క్లుప్తంగా

ఉత్సాహంగా 'గడప గడపకు..'



సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న కె.కె.రాజు

సీతంపేట: జీవీఎంసీ 26వ వార్డు శంకువాని పాలెం సచివాలయం పరిధి లలితానగర్‌లో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు, వార్డు ఇన్‌చార్జి పీలా వెంకటలక్ష్మితో కలిసి పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి, స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ రాయుడు శ్రీను, రామలింగేశ్వర ఆలయ చైర్మన్ బొడ్డేటి కిరణ్, వార్డు నాయకులు అమ్మాజి, సునీల్, నవాబ్, శ్యామల, హరి, శేషు, బాబ్‌జాన్, ఫారూఖీ, విజయ్‌పాల్, సుశీల, రమాదేవి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఆసక్తికరంగా కవి సమ్మేళనం



కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులు

మురళీనగర్: మాధవధార భరద్వాజ క్షేత్రంలో అమరావతి విశ్వసాహితి సమితి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కవి సమ్మేళనం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. పిల్లా అర్జునుడు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో 12 మంది కవులు పాల్గొని తమ రచనలు చదివి వినిపించారు. ప్రముఖ కవి, నటుడు పాలరమశెట్టి ఫ్రాన్సిస్ సమన్వయకర్తగా వ్యవహరించారు. సిహెచ్.చినసూర్యనారాయణ రచించిన సామాజిక త్రిశతి పద్యకావ్యానికి తానా ప్రచురణకు ఎంపికై న సందర్భంగా ఆయనను సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పీఎల్‌వీ ప్రసాద్ పాల్గొన్నారు.


గుజ్జు వెంకటరెడ్డికి సత్కారం



గుజ్జు వెంకటరెడ్డిని సత్కరిస్తున్న వేమన సంక్షేమ సంఘం సభ్యులు

మద్దిలపాలెం: మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీసెస్(ఎంఈఎస్) బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం బ్రాంచ్ చైర్మన్‌గా ఇటీవల నియామకమైన గుజ్జు వెంకటరెడ్డిని వేమన సంక్షేమ సంఘం అధ్యక్షుడు నీలాపు వివేకానంద రెడ్డి, సెక్రటరీ సత్తి రామకృష్ణారెడ్డి సభ్యులతో కలిసి సత్కరించారు. కార్యక్రమంలో సంఘ అడ్వైజరీ చైర్మన్ డి.నారాయణరెడ్డి, గౌరవ అధ్యక్షుడు నాగేశ్వరరావు, ముఖ్య అతిథి నల్లమల్లి ఆదిత్య శేషారెడ్డి, ఆర్గనైజింగ్ కమిటీ రమణారెడ్డి, బాలాజీరెడ్డి, కుమార్‌రెడ్డి, నారాయణ రెడ్డి, కర్రి రామారెడ్డి, సంజీవరెడ్డి, ధర్మారెడ్డి, దివాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

డాక్టర్ ప్రసాద్‌కు మేరీ మెక్‌మిలన్ అవార్డు



అవార్డు అందుకుంటున్న డాక్టర్ ప్రసాద్ మారెళ్ల

సీతంపేట: స్థానిక మధురానగర్‌కు చెందిన ఫిజియోథెరపీ వైద్యుడు, వరాహ వెంకటేశ్వర ఎడ్యుకేషన్ ట్రస్టు చైర్మన్ ప్రసాద్ మారెళ్లను ప్రతిష్ఠాత్మకమైన మేరీ మెక్‌మిలన్ అవార్డు(మదర్ ఆఫ్ ఫిజియోథెరపీ) వరించింది. హైదరాబాద్‌లోని ఎంఎస్‌ఆర్ యూనివర్సిటీలో జరిగిన ది రైజ్ ఆఫ్ ఫిజియో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో అతిథుల చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు. ట్రస్టు ద్వారా ప్రసాద్ చేపట్టిన ఉచిత వైద్య శిబిరాలు, సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తిస్తూ యూనివర్సిటీ ఈ అవార్డును ప్రదానం చేసింది. యూనివర్సిటీ ప్రిన్సిపాల్ మాధవి, పీఎఫ్ఐ డాక్టర్ ఎం.అచ్యుత్ చంద్రప్రసాద్ అవార్డు అందజేశారు.

ఇంటింటికీ 'జగనన్న సురక్ష'

- ప్రజలకు ఏం కావాలో అడిగి అందిస్తున్న సీఎం జగన్
- జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ
- 25వ వార్డులో 1,269 ధ్రువపత్రాల అందజేత



లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ, సమన్వయకర్త కె.కె.రాజు, కార్పొరేటర్ గోవింద్



25వ వార్డులో జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరైన లబ్ధిదారులు

సీతంపేట: ప్రజల ఇళ్లకు వెళ్లి.. మీకు ఏం కావాలని అడిగే వ్యవస్థ ఏ దేశంలో కూడా లేదని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష ద్వారా ఈ విధానానికి నాంది పలికారని జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ అన్నారు. జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ ఆధ్వర్యంలో సోమవారం 25వ వార్డు రాజేంద్ర నగర్ వార్డు కార్యాలయం వద్ద నిర్వహించిన జగనన్న సురక్ష క్యాంప్‌లో ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడారు. అమెరికా లాంటి దేశాల్లో ఆన్‌లైన్ సర్వీస్ ఉందే తప్ప.. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఏం కావాలని అడిగి సేవలందిస్తున్న ప్రోయాక్టివ్ ప్రభుత్వ సర్వీస్ రాష్ట్రంలో మాత్రమే ఉందన్నారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తమ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న సురక్ష ద్వారా అందిస్తున్న 11 రకాల సర్టిఫికెట్ల అవసరం ఉందా అని అడిగి సర్వీస్ అందించాలన్నారు. నూటికి నూరు శాతం ఈ కార్యక్రమం ప్రతి ఇంటికి చేరేలా చూడాలని సూచించారు. ఈ నెలాఖరు వరకు ఉచితంగా అందిస్తున్న జగనన్న సురక్ష సేవలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు.

ఇంటింటా పక్కాగా సర్వే: కె.కె.రాజు

నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు మాట్లాడుతూ జగనన్న సురక్ష ద్వారా అందిస్తున్న 11 రకాల సర్టిఫికెట్లు తమకు అందలేదన్న ప్రశ్న ప్రజల నుంచి ఉత్పన్నం కాకుండా సచివాలయ కార్యదర్శులు, వలంటీర్లు పూర్తి స్థాయిలో సర్వే చేపట్టాలన్నారు. సచివాలయం పరిధిలో ప్రతి క్లస్టర్‌ను జల్లెడ పట్టి ఇంటింటా సర్వే చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం తర్వాత రేండమ్ సర్వే ఉంటుందని, మా ఇంటికి సురక్ష సర్వే కోసం ఎవరూ రాలేదని జవాబు రాకుండా నూరు శాతం సర్వే, బయోమెట్రిక్ చేపట్టాలని సూచించారు. మైగ్రేట్ అయిన వారి స్థానంలో కొత్తగా వచ్చి వారి వివరాలు నమోదు చేసుకుని, వారికి జగనన్న సురక్ష సేవలు అందించాలన్నారు. కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ మాట్లాడుతూ 25వ వార్డులో ఒక్కరోజే 1,269 క్యాస్ట్, ఇన్‌కమ్ తదితర సర్టిఫికెట్లు అందజేసినట్టు తెలిపారు. మరో 149 సేవలు ప్రోసెస్‌లో ఉన్నాయని, అవి కూడా త్వరలోనే అందిస్తామన్నారు. తగిన ధ్రువపత్రాలు లేక పథకాలు అందుకోలేకపోతున్న వారికి జగనన్న సురక్ష మంచి కార్యక్రమమని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, డీపీవో చక్రవర్తి, ఏపీడీ దుర్గాప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ త్రినాథ్, ఆర్ఐ ఇబ్రహీం, ఏఈ శ్రీరామమూర్తి, డైరెక్టర్ వి.నూకరాజు, సచివాలయ కన్వీనర్లు భోగవిల్లి గోవింద్, సానబోయిన సురేష్, సారిపిల్లి సంతోష్, హరికృష్ణ, స్థానిక నాయకులు పువ్వాడ గోవిందమ్మ, రావాడ వీరమ్మ, బొమ్మాళి రవి, ముద్దాడ అశోక్, బోనుల జయ, వానపల్లి లక్ష్మణకుమార్, ఉప్పాడ శేఖర్, సన్నీ గౌరినాయుడు, అప్పన్న, కొండబాబు, వార్డు సచివాలయ అడ్మిన్లు, కార్యదర్శులు, వలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే పరిపాలన



45వ వార్డులో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందిస్తున్న కె.కె.రాజు, జెడ్సీ కృష్ణ

సీతంపేట: సచివాలయ వ్యవస్థ, గడప గడపకు మన ప్రభుత్వం, జగనన్నకు చెబుదాం వంటి కార్యక్రమాలతో ప్రజల వద్దకే పాలన అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టి సేవలు మరింత చేరువ చేశారని నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు అన్నారు. 45వ వార్డు వాసుదేవనగర్ కమ్యూనిటీ హాల్లో సోమవారం జరిగిన జగనన్న సురక్ష క్యాంప్‌లో ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమకు అవసరమైన 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా పొందవచ్చని తెలిపారు. వలంటీర్లు తమకు కేటాయించిన ఇళ్లకు వెళ్లి ప్రజలకు ఏ సర్టిఫికెట్లు కావాలో అవి అందేలా చూడాలన్నారు. అనంతరం లబ్ధిదారులకు 730 సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో జోన్-5 కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ, పార్టీ 45వ వార్డు అధ్యక్షుడు పైడి రమణ, డీటీ త్రినాథరావు, ఏపీడీ పద్మావతి, యాత కార్పొరేషన్ చైర్‌పర్సన్ పిల్లి సుజాత, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ రాయుడు శ్రీను, స్థానిక నాయకులు హరిపట్నాయక్, రాజు యాదవ్, బాబూరావు, ఆదిలక్ష్మి, సన్నీ, దుర్గ, నాని, నాగరాజు, చిన్నారావు, గణపతి, ప్రభాకర్, నేపాల్ శ్రీను, నాయుడు, నరసరావు, హరి, సువర్ణ, పెంటమ్మ, యం.రామారావు, బి.రామారావు, లక్ష్మణరావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

నాలుగు సర్టిఫికెట్లు అందుకున్నా..



అధికారులు, కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఇంటి వద్దే ఉండి నాలుగు సర్టిఫికెట్లు అందుకున్నాను. వలంటీర్ మా ఇంటికి వచ్చి ఏమైనా ధ్రువపత్రాలు కావాలా అని అడిగారు. నాకు, నా భార్యకు, బాబుకు క్యాస్ట్, ఇన్‌కమ్ సర్టిఫికెట్లు అడిగాను. వివరాలు నమోదు చేసుకున్నారు. జగనన్న సురక్ష క్యాంప్‌లో నాలుగు సర్టిఫికెట్లను ఉచితంగా ఇచ్చారు. చాలా ఆనందంగా ఉంది.

– రెడ్డి సత్యనారాయణ, సీతంపేట

నా పిల్లలిద్దరికీ ధ్రువపత్రాలు ఇచ్చారు



వలంటీర్ మా ఇంటికి వచ్చినపుడు మా పిల్లలిద్దరికీ క్యాస్ట్, ఇన్‌కమ్ సర్టిఫికెట్లు కావాలని అడిగాను. ఈ రోజు జగనన్న సురక్ష క్యాంప్‌లో వాటిని అందజేశారు. గతంలో ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ రెండు వారాలు తిరిగితే కాని ఇచ్చేవారు కాదు. జగనన్న సురక్ష మంచి కార్యక్రమం.

– పొన్నాడ కుమారి, సీతంపేట

పథకాలకు దరఖాస్తు చేస్తాను



అర్హత ఉన్నా కుల, ఆదాయ ధ్రువపత్రాల కోసం తిరగలేక కొన్ని పథకాలకు దరఖాస్తు చేయలేకపోయాను. ఇపుడు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఇంటికి వచ్చి మీకు ఏం కావాలని అడిగారు. చాలా సంతోషం అనిపించింది. క్యాస్ట్, ఇన్‌కమ్ సర్టిఫికెట్లు ఇచ్చారు. ఇపుడు పథకాలకు దరఖాస్తు చేస్తాను.

– శిరసపల్లి జ్యోతి, గణేష్‌నగర్

'స్పందన'కు 10 అర్జీలు

సీతమ్మధార: సీతమ్మధార అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 10 వినతులు అందాయి. అర్జీదారుల నుంచి వాటిని తహసీల్దార్, మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఆనంద్‌కుమార్ స్వీకరించి పరిశీలించారు. కుల, ఆదాయ, నివాస, కుటుంబ సభ్యత్వ ధ్రువీకరణ పత్రాల కోసం పలువురు దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమంలో వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యమైన పూజా సామగ్రి విక్రయించండి



పూజా సామగ్రి విక్రయదారులకు సూచనలిస్తున్న ఈవో శేఖర్‌బాబు

సీతమ్మధార: నాణ్యమైన పూజా సామగ్రినే విక్రయించాలని, లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని వ్యాపారులను నక్కవానిపాలెం ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.శేఖర్‌బాబు హెచ్చరించారు. ఆలయ ఆవరణలో పూజా సామగ్రి విక్రయాలపై ఫిర్యాదు రావడంతో సోమవారం ఆయన విచారణ చేపట్టారు. భక్తుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు తెలిపారు. పాల ప్యాకెట్లలో నాణ్యత లేదని, ధరలు పెంచి విక్రయిస్తున్నారన్నారు. ఇకపై నాణ్యమైన పూజ సామగ్రి విక్రయించాలని వ్యాపారులకు సూచించారు. ట్రస్ట్ చైర్మన్ నక్క అప్పలరెడ్డి పాల్గొన్నారు.

మృతుడి వివరాలు లభ్యం

తాటిచెట్లపాలెం: విశాఖ రైల్వే స్టేషన్‌లోని 6వ నంబర్ ప్లాట్‌ఫాం ట్రాక్‌పై ఆదివారం ఉదయం కోరాపుట్ రైలు ఢీకొనడంతో గాయాలతో మృతిచెందిన వ్యక్తి వివరాలు లభ్యమయ్యాయి. రైల్వే పోలీసుల సమాచారం ప్రకారం.. మృతుడిని ఎచ్చిన తేజేశ్వర రావు(54)గా పోలీసులు గుర్తించారు. అతడు పండ్ల బండి నడుపుతూ భార్యతో కలిసి రైల్వే న్యూకాలనీలో నివసిస్తున్నాడు. కొద్ది రోజులుగా మానసిక అనారోగ్యంతో బాధపడుతూ మతిస్థిమితం లేక తిరుగుతూ ఉన్నాడు. ఈ స్థితిలో ఆదివారం రైల్వే ట్రాక్ దాటుతుండగా ఈ ఘటన జరిగింది. 'సాక్షి' పత్రిక ద్వారా సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కేజీహెచ్ మార్చురీలో ఉన్న మృతదేహాన్ని చూసి తేజేశ్వరరావుగా నిర్ధారించుకున్నారు. సమాచారం అందించిన జీఆర్‌పీ సిబ్బందికి, 'సాక్షి'కి మృతుడి భార్య కళావతి, కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు



చిట్టిబాబు కాలనీలో శంకుస్థాపన చేస్తున్న కె.కె.రాజు, రెయ్యి వెంకటరమణ

మద్రిపాలెం: నియోజకవర్గంలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు తెలిపారు. 51వ వార్డు అప్పయ్యనగర్ చిట్టిబాబు కాలనీ, రాజీవ్‌నగర్ ప్రాంతాల్లో రూ.74 లక్షలతో నిర్మించనున్న దోబీఘాట్, గెడ్డ రక్షణ గోడ, బీటీ రోడ్ల పనులకు సోమవారం కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశాఖను ఒక అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పమన్నారు. నాణ్యమైన విద్యతోపాటు అనేక మౌలిక వసతుల రూపకల్పన చేస్తున్నారనడానికి వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధే నిదర్శనమన్నారు. కార్పొరేటర్ వెంకటరమణ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు అన్నీ కాలనీలు అభివృద్ధి చేసి చూపిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రజల్లోకి వెళ్తూ.. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో డీఈ భరణి, 51వ వార్డు నాయకులు, డైరెక్టర్లు పైడి శ్రీను, దిడ్డి రమేష్, పైడి ప్రతాప్, రత్నం, వరలక్ష్మి, రాజేశ్వరరావు, శ్యామ్, గణేష్, రాణి, వినోద్, ధర్మేంద్ర, త్రినాథ్, రమణ, ఎల్లాజి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

మానవ మృగాలను కఠినంగా శిక్షించాలి



జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న ఐద్వా విశాఖ కమిటీ నాయకులు

సీతమ్మధార: విశాఖలో బాలికపై అత్యాచార ఘటనను ఖండిస్తూ, మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఐద్వా విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు బి.పద్మ మాట్లాడుతూ ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్ పరిధిలోని 104 ఏరియా బాపూజీనగర్‌లో స్థానిక బాలికపై అతిదారుణంగా స్కూల్ అటెండర్, మరో నలుగురు కలిసి లైంగికదాడికి పాల్పడటం బాధాకరమన్నారు. విశాఖలో ఇటువంటి దారుణాలు ఎక్కువవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక వైపు 'బేటీ బచావో.. బేటి పడావో' అనే నినాదంతో ప్రధాని ప్రచారం చేస్తున్నారని, మరో వైపు రాష్ట్ర ప్రభుత్వం దిశా చట్టాన్ని తీసుకొచ్చిందని.. ఆచరణలో మాత్రం మహిళలకు రక్షణ లేకుండా పోతోందన్నారు. ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా త్వరితగతిన విచారణ జరిపి మానవ మృగాలను సమాజంలో తలెత్తుకోకుండా కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. మహిళలపై జరుగుతున్న హింసను కట్టడి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర మహిళా కమిషన్ వెంటనే జోక్యం చేసుకుని బాలికకు న్యాయం చేయాలని, పోస్కో చట్టం కింద నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు ఆర్.విమల, మమత, నిర్మల, కె.కుమారి, ఎ.పుష్ప, జి.లక్ష్మి, విజయ, హేమలత, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

లలితా పీఠంలో బహుళ అష్టమి పూజలు



కాళీ, కాలభైరవులకు పూజలు చేస్తున్న అర్చకులు



అమ్మవారి మేరువుకు శ్రీచక్రనవావరణ అర్చన చేస్తున్న అర్చకులు

సీతంపేట: లలితానగర్ లలితా పీఠంలో ఆషాఢ మాస బహుళ అష్టమి సందర్భంగా సోమవారం చండీ హోమం, కాళీ, కాలభైరవ హోమం, శ్రీచక్రనవావరణ అర్చన పూజలు నిర్వహించారు. పండితుల వేద మంత్రాల మధ్య శాస్త్రోక్తంగా హోమం జరిపించారు. గణపతి పూజ, కలశ శుద్ధి, అగ్ని ప్రతిష్ఠాపన, గోపూజ, పరివార పూజ, సుహాసిని పూజ, దంపత పూజ, చండీ సప్తశతి చివరగా పూర్ణాహుతి జరిపించారు. లోక కల్యాణం, విశేష కార్యసిద్ధి కోసం జగన్మాతను ఆరాధించడంలో భాగంగా చండీ హోమం నిర్వహించినట్టు పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేన్ తెలిపారు. హోమం వల్ల ఆరోగ్యం, విజయం సిద్ధిస్తుందన్నారు. అమ్మవారి మేరువుకు శ్రీచక్రనవావరణ అర్చన జరిపారు. సాయంత్రం కాళీ, కాలభైరవ హోమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పవన్ వ్యాఖ్యలపై కదంతొక్కిన వలంటీర్లు

- తాటిచెట్లపాలెం జంక్షన్‌లో మానవహారం, బైఠాయింపు
- ప్రతి వలంటీర్‌కు పవన్‌కల్యాణ్ క్షమాపణ చెప్పాల్సిందే
- వైఎస్సార్‌సీపీ 'ఉత్తర' సమన్వయకర్త కె.కె.రాజు డిమాండ్



వలంటీర్ల నిరసనకు సంఘీభావం తెలిపి మీడియాతో మాట్లాడుతున్న కె.కె.రాజు

మద్రిపాలెం: జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ చేసిన వాఖ్యల వల్ల ప్రజలకు సేవ చేస్తున్న వలంటీర్ల మనోభావాలు దెబ్బతిన్నాయని నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు మండిపడ్డారు. తక్షణం ఆయన తన అనుచిత వాఖ్యలను వెనక్కి తీసుకుని వలంటీర్లకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వలంటీర్లను తప్పుపట్టి, ఆ వ్యవస్థను విచ్ఛిన్నం చేసేలా పవన్ చేసిన అనుచిత వాఖ్యలను ఆయన ఖండించారు. ఈమేరకు సోమవారం పెద్ద ఎత్తున వలంటీర్లు జాతీయ రహదారి తాటిచెట్లపాలెం జంక్షన్‌లో తమ నిరసన తెలుపుతూ మానవహారం నిర్వహించారు. వలంటీర్ వ్యవస్థను అపహాస్యం చేసేలా మాట్లాడిన పవన్‌కల్యాణ్‌పై చర్యలు తీసుకోవాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ హైవేపై బైఠాయించారు. వలంటీర్ల నిరసనకు కె.కె.రాజు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు సమావేశంలో సంఘ విద్రోహ శక్తులకు వలంటీర్లు సమాచారం అందిస్తున్నారని పవన్ అనడం దారుణమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్లను నియమించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా నిమిషాల్లో లబ్ధిదారుల ఇంటికి అందిస్తున్నారని తెలిపారు. అటువంటి వ్యవస్థను కించపరచడం పవన్ అజ్ఞానానికి నిదర్శనమన్నారు. సినీ నటుడిగా రాజకీయాలను ఎదుర్కోలేక మతిభ్రమించినట్టు వ్యవహరిస్తున్నారన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్లు ఆళ్ల లీలావతి శ్రీనివాస్, పి.ఉషశ్రీ, కంటిపాము కామేశ్వరి, వావిలపల్లి ప్రసాద్, చల్లా రజిని ఈశ్వరరావు, కె.వి.ఎస్.శశికళ, డైరెక్టర్లు రాయుడు శ్రీను, ఎస్.రవికుమార్, రత్నాకర్, నూకరాజు, ఐ.రవికుమార్, పార్టీ వార్డు అధ్యక్షులు పీలా వెంకటలక్ష్మి, పైడి రమణ, దుప్పలపూడి శ్రీను, మాజీ కార్పొరేటర్ బులుసు జగదీష్, పేడాడ రమణికుమారి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, సచివాలయం సిబ్బంది, కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.



ఫ్లవర్ స్టార్ పవన్ కల్యాణ్ అంటూ.. ప్లకార్డులు ప్రదర్శిస్తున్న మహిళా నేతలు

గాయపడిన వ్యక్తి మృతి

మద్రిపాలెం: కంచరపాలెం పరిధిలో ఇటీవల అనుకోని స్థితిలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మస్తాన్ షరీఫ్ అనే వ్యక్తి సోమవారం మృతి చెందాడు. ఐదో పట్టణ పోలీసులు తెలిపిన వివరాలిలా.. మస్తాన్ షరీఫ్ ఈ నెల 6వ తేదీ గురువారం రాత్రి జాతీయ రహదారి మీదుగా మధవధార వుడా కాలనీలోని తన ఇంటికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో ఊర్వశి కూడలి వద్ద స్పృహ కోల్పోయాడు. దీంతో అతడిని కేజీహెచ్‌కు తరలించగా.. చికిత్స పొందుతూ మృతిచెందాడు.

అష్టదళ పద్మారాధన నేడు

దాబాగార్డెన్స్: బురుజుపేటలో కొలువైన కనకమహాలక్ష్మి అమ్మవారికి మంగళవారం అష్టదళ పద్మారాధన నిర్వహించనున్నారు.

ప్రజలకు చేరువగా వైద్య సేవలు



స్థానికులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

సీతంపేట: జీవీఎంసీ 26వ వార్డు అక్కయ్యపాలెం జగ్గారావు బ్రిడ్జి సచివాలయం వద్ద జేసీఐ వైజాగ్ యువ ఆధ్వర్యంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. దీనిని ముఖ్య అతిథి వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ప్రారంభించి మాట్లాడారు. విలేజ్ క్లినిక్స్ ద్వారా ప్రజల చెంతకు వైద్యాన్ని తీసుకెళ్లిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కడపలో రూ.10 డాక్టరుగా పేరొందిన డాక్టర్ నూరి పర్వీన్ విశాఖ వచ్చి సేవలందించడం అభినందనీయమన్నారు. వైద్య శిబిరంలో 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. పినాకిల్ ఆస్పత్రి వైద్య బృందం బీపీ, సుగర్, వీ డెంటల్ ఆస్పత్రి వైద్యులు దంత పరీక్షలు, మాక్స్ విజన్ కంటి ఆస్పత్రి వైద్యులు నేత్ర వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో జేసీఐ వైజాగ్ యువ అధ్యక్షుడు కె.ప్రమోద్‌కుమార్, డాక్టర్లు నూరి పరివాన్, ఫరూఖ్, వీ డెంటల్ డైరెక్టర్ కె.ఎం.కె.రమేష్, సురేష్ శంకర, రిషిక, హరిబాబు, ధనలక్ష్మి, రామలింగేశ్వర ఆలయ చైర్మన్ బొడ్డేటి కిరణ్ పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాల్లో ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్లు

- వైద్యులు ప్రణాళికలు సిద్ధం చేసుకోండి
- జనాభా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణలో కలెక్టర్ మల్లికార్జున

మహారాణిపేట: ప్రపంచ జనాభా దినోత్సవ పోస్టర్‌ను సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యామిలీ ప్లానింగ్ శస్త్రచికిత్సలను అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో చేయాలని, దీనికి సంబంధించి వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ఆయా తేదీలను ఖరారు చేసి ఆపరేషన్లు నిర్వహించాలని చెప్పారు. మధురవాడ, గాజువాక, రేవతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సల కోసం ప్రణాళికలు వేసుకొని ప్రారంభించాలన్నారు. నగరంలోని కేజీహెచ్, వీజీహెచ్‌ల్లో కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు జరుగుతున్నాయని, వాటి కన్నా ఎక్కువగా జరగాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి(డీఎంహెచ్‌వో) డాక్టర్ పి.జగదీశ్వరరావు మాట్లాడుతూ శాశ్వత పద్ధతుల్లో ట్యూబెక్టమీలు 2022–23 సంవత్సరానికి గాను 4,729, వ్యాసెక్టమీలు 44 చేసినట్టు వివరించారు. ఈ నెల 11వ తేదీ మంగళవారం నగరంలో ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ డాక్టర్ కె.రాజేష్, జిల్లా మీడియా విస్తరణ అధికారి బి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.